# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 146 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 24 మే 2024





## ప్రధాన పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు




## దేవుడిపై ఓట్లు వేస్తే... రైతులకు న్యాయం జరగదు..



# తెలంగాణలో ప్రతి బడి - అమ్మ ఒడి

- రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బడుల (పాఠశాల)బాధ్యతలు.
- రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అలనా పాలన కోసం సర్కారు సరికొత్త ప్రణాళికకు శ్రీకారం
- ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు. (జూన్ 12)
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని ప్రతీ బడీ.. ఒక అమ్మ ఒడిలా ఉండేలా.. ప్రభుత్వ పాఠశాలల ఆలనా పాలన కోసం సర్కారు సరికొత్త ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బాగోగులను పట్టించుకునే బాధ్యతను అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. సీఎం ఆదేశాల ప్రకారం ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. కమిటీల్లో ఆయా గ్రామాల మహిళా సంఘం అధ్యక్షులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ప్రతీ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారు. ఇకపై పాఠశాలల్లో జరిగే ప్రతీ పనిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానం తోనే చేపట్టనున్నారు. సంబంధిత కార్యాచరణను ప్రస్తుత విద్యా (జూన్ 12)సంవత్సరం నుంచే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. పాఠశాలల్లో అవసరమయ్యే తక్షణ పనులను గుర్తించి జూన్ 10 లోగా పూర్తి చేయాలని ఆయన ఉన్నతాధికారులకు

వివరాలు 2లో



- యుపి సభల్లో అమిత్ షా
- కాంగ్రెస్‌కు 40, ఎస్‌పికి 4
- బంధుప్రీతితో ప్రతిపక్షం
- రిజర్వేషన్ల కోటాకు ఎసరు

# ఇప్పటికే 310 సీట్లు దాటాం

వివరాలు 2లో

**సిద్ధార్థనగర్,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నిర్ణీత రీతిలో విజయం సాధిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికి ముగిసిన ఐదు విడతల పోలింగ్ సరళిని చూస్తే బిజెపి 310 సీట్ల సంఖ్యను దాటిందని, మరో రెండు రౌండ్లు మిగిలి ఉన్నాయని చెప్పారు. ఇక కాంగ్రెస్‌కు ఈసారి 40 స్థానాలు కూడా రావడం కష్టమే అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్‌లో అమిత్ షా గురువారం దొమరియగంజ్ బిజెపి అభ్యర్థి జగదాంబిక పాల్ గెలుపు కోసం జరిగిన ప్రచార సభలో మాట్లాడారు. కాంగ్రెస్‌కు 40 లోపు, ఇక ఈ పార్టీ మిత్రపక్షం ఎస్‌పికి నాలుగు స్థానాలు దక్కుతాయని అమిత్ షా వెల్లడించారు.ఇప్పటికే బిజెపి 310 దాటి మరింతగా ముందుకు వెళ్లే దిశలో ఉందన్నారు. రాష్ట్రంలోనే సంత్ కబీర్ నగర్ లో జరిగిన సభలో మాట్లాడుతూ ఆయన విపక్ష నేతలకు బంధుప్రీతి, స్వార్థ బుద్ధి తప్పితే మరోటి లేదన్నారు. ఇందుకు అనేక ఉదాహరణలు ప్రస్తావి ంచుకోవచ్చు. లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడిని సిఎం చేయాలని అను కుంటారు.ఉద్ధవ్ థాకరే తనకుమారుడు ఎప్పుడు సిఎం అవుతాడా? అని చూస్తాడు.

# హత్యా రాజకీయాలు మంచిది కాదు..

- మంత్రివర్గం నుంచి జూపల్లిని బర్తరఫ్ చేయాలి : కేటీఆర్



**వనపర్తి,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**హత్యా రాజకీయాలు తెలంగాణకు మంచిది కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నాలుగు నెలల కాలంలోనే ఇద్దరి హత్యలకు కారణమైన మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో బొడ్డు శ్రీధర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.శ్రీధర్ రెడ్డి హత్యకు జూపల్లి కృష్ణారావే బాధ్యత వహించాలి. ఇది మొదటి హత్య కాదు. పేరుకేమో ప్రజాపాలన.. చేస్తున్నది ప్రతీకార పాలన. ప్రతీకారంతో రగిలిపోతూ ఎన్నికల్లో వత్తాసు పలకని వారి మీద ప్రతీకారం తీర్చుకునే దిక్కుమాలిన పాలన.. ఇది కాంగ్రెస్ పాలన. ఈ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్రంలో ఎక్కడా లేని ఫ్యాక్షన్ సంస్కృతిని మంత్రి జూపల్లి కొల్లాపూర్‌లో తీసుకొచ్చారు. జనవరిలో మల్లేష్ యాదవ్, ఇప్పుడు శ్రీధర్ రెడ్డి హత్యకు కారణమయ్యారు జూపల్లి. ఒకటే నియోజకవర్గంలో నాలుగు నెలల వ్యవధిలో రెండు హత్యలు జరిగాయంటే మంత్రి ప్రమేయం, ప్రోద్బలం లేకుండా ఆయన అనుచరులు ఇంత దారుణాలకు తెగబడరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మంత్రి జూపల్లిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.స్థానికంగా ఉండే పోలీసు వ్యవస్థ మీద మాకు నమ్మకం లేదు. వరుస హత్యలపై ప్రత్యేక దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలి. లేదంటే జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలి. ఈ హత్యల్లో ప్రభుత్వ పాత్ర, మంత్రి పాత్ర లేకపోతే నిష్పక్షపాతంగా విచారణ జరిగేందుకు సహకరించాలి.

వివరాలు 2లో

# రాజ్యాంగ పరిరక్షణకు ఓటే ఆయుధం: సోనియా

- రాజ్యాంగ పరిరక్షణకు ఓటే ఆయుధం
- సోనియా గాంధీ వీడియో సందేశం



**న్యూఢిల్లీ,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీలో ఎన్నికల ప్రచారానికి తుది రోజు నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ గురువారం వీడియో సందేశం వెలువరించారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని, ప్రమాదంలో పడ్డ దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సి ఉందని, ఈ దిశలో ప్రజలు కూడా పాలు పంచుకోవాలని కోరారు. ఢిల్లీలో మొత్తం ఏడు ఎంపి స్థానాలలోనూ ఇండియా కూటమి అభ్యర్థులు గెలిచేలా చేయడం అందరి బాధ్యత అని చెప్పారు. ఎవరూ తమ ఓటును తక్కువ అంచనా వేసుకోవద్దు .మీ ఓటు విలువ ఎంతో అమూల్యం. మీ ఈ ప్రతి ఒక్క ఓటు ఉద్యోగకల్పనకు దారితీస్తుంది. ద్రవ్యోల్బణం తగ్గిస్తుంది. మహిళా సాధికారికతకు వీలు కల్పిస్తుంది. ఉజ్వల భవిత గల భారత్‌లో సమానత వెల్లివిరుస్తుంది. ఈ ఓటును మీరు ఏ విధంగా వాడుకుంటున్నారనే దానిపైనే దీని విలువ సార్థకం అవుతుందన్నారు.

# జూన్ 30 వరకు పలు రైళ్లు రద్దు



**హైదరాబాద్, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు కారణంగా పలు రైళ్లను నెల 27 నుంచి 30 వరకు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన చేసింది. రైల్వే ప్రయాణికులు ఈ విషయం గమనించాలని స్పష్టం చేసింది. 07462/63 వరంగల్, సికింద్రాబాద్ పుష్‌పుల్ రైలు, 17035/36 కాజీపేట- బలార్షా, 07766/65 కరీంనగర్ సిర్పూర్ టౌన్, 07894 కరీంనగర్- బోధన్ రైలు జూన్ 30 వరకు రద్దు చేసినట్లు తెలిపింది. అలాగే విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేయగా, మరికొన్ని రైళ్లను దారిమళ్లించినట్లు తెలిపింది. రద్దైన రైళ్లలో విజయవాడ- బిట్రగుంట (07978), బిట్రగుంట- విజయవాడ (07977), రాజమండ్రి- విశాఖపట్నం (07466), విశాఖపట్నం- రాజమండ్రి (07467), బిట్రగుంట-చెన్నై సెంట్రల్ (17237), చైన్నై సెంట్రల్- బిట్రగుంట (17238), కాకినాడ పోర్ట్- విశాఖపట్నం (17267), విశాఖపట్నం- కాకినాడ పోర్ట్ (17268), విజయవాడ- విశాఖపట్నం (22702), విశాఖపట్నం- విజయవాడ (22701), కాచిగూడ -నడికుడి (07791), నడికుడి కాచిగూడ (07792) నెంబర్ రైళ్లు ఉన్నాయి. వీటితో పాటు విజయవాడ- గుంటూరు (07783), గుంటూరు -విజయవాడ(07788), గుంటూరు- మాచర్ల (07779), మాచర్ల- గుంటూరు (07780) తదితర రైళ్లను సైతం దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. రేపల్లె- మార్కాపూర్ రోడ్ (0788), మార్కాపూర్ రోడ్- తెనాలి (07890), హుబ్లీ -విజయవాడ (17329), విజయవాడ- హుబ్లీ (17330) రైళ్లను పలు స్టేషన్ల మధ్య పాక్షికంగా రద్దు చేసింది.

# రాజీనామా చేయకుండానే రాజీలేని పోరు మోడీ కుట్రలు సాగనివ్వను: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జైలుపాలయిన తాను సిఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని డిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. ఒకవేళ తాను వైదొలిగితే ఇదో తంతుగా తీసుకుని బిజెపి దేశంలోని ప్రతిపక్ష సిఎంలను లక్షంగా చేసుకుని దెబ్బతీయడంలో పట్టపగ్గాలు లేకుండా చేస్తుందని విశ్లేషించారు. పిటిఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ స్పందించారు. తన తరువాత మమత బెనర్జీని, ఆ తరువాత స్టాలిన్‌ను ఈ విధంగా ఒక్కొక్కరిని టార్గెట్ చేసుకుంటారని, వారిని ఏదో విధంగా పదవినుంచి తప్పించేందుకు, ముందు జైలుకు పంపించేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో తాను రాజీనామా చేయడం ఆనవాయితీ అవుతుందన్నారు. మద్యం కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ .జూన్ 1న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. మరి సిఎం పదవి నిర్వహణ విషయం ఏమిటనేది కీలకం అయింది.తనకు పదవి ముఖ్యం కాదని, తాను ఢిల్లీలోని మురికివాడల ప్రజల కోసం పాటుపడిన వాడినని , కీలకమైన ఆదాయపు పన్ను కమిషనర్ పోస్టుకు రాజీనామా చేయగానే ముందుగా ప్రజల వద్దకు వెళ్లానని చెప్పారు. తొలిసారి సిఎం అయిన తరువాత 49 రోజులకే 2013లో సిఎం పదవికి రాజీనామా చేశానని, అప్పట్లో తన రాజీనామాకు ఎవరూ డిమాండ్ చేయలేదని గుర్తు చేశారు. ప్యూన్ పోస్టును కూడా వదులుకోవడానికి ఎవరూ ఇష్టపడని రోజులివి అటువంటిది తాను సిఎం పదవిని త్యజించానని , అయితే

వివరాలు 2లో

# కాంగ్రెస్ గూండాల్లారా ఖబర్దార్..!

- హెచ్చరించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



## యువ సేన యూత్ ఆధ్వర్యంలో మహేష్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**మరిపెడ, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో ఇటీవల హఠాత్తు మరణంతో మృతి చెందిన గుండె మహేష్ కుటుంబానికి యువ సేన యూత్ అధ్యక్షులు పాల్వాయి సతీష్ మరియు కాంచనపల్లి నవీన్ ఆధ్వర్యంలో మృతుడు గుండె మహేష్ కుటుంబానికి 10600 ఆర్థిక చేయూత గురువారం అందజేశారు ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు పాల్వయ్ వెంకన్న కంచనపల్లి రాములు కంచనపల్లి ఉప్పలయ్య వెంకన్న గోపయ్య చుక్క ముత్తయ్య రవి రాములు అనపర్తి వెంకన్న శ్రీనివాస్ నరేష్ మల్సూర్ శ్రీను బిక్షం మల్లయ్య నరసయ్య పరశురాములు రాజేష్ మధు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**- బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు, 12వ వార్డు ఇంచార్జ్ గంటా కళావతి**



**పరకాల,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు, 12వ వార్డు ఇంచార్జ్ గంటా కళావతి పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ.. విద్యావంతుడు, సామాజి కవేత్త అయినా రాకేష్ రెడ్డికి అవకాశం ఇస్తే యువత హక్కుల కోసం, ఉద్యోగ కల్పన కోసం రాజీలేని పోరాటం చేస్తారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి గెలుపు కోసం పరకాల డివిజన్ లో పట్టభద్రులను కలుస్తూ.. రాకేష్ రెడ్డి గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలు అయితేనేమి, సార్వత్రిక ఎన్నికలలో అటు చల్లా ధర్మారెడ్డి కోసం, ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో డాక్టర్ సుధీర్ గెలుపు కోసం పార్టీ శ్రేణులతో కలిసి వారి గెలుపు కోసం విశిష్ట కృషి చేశారు. రాకేష్ రెడ్డి ని గెలిపిస్తే యువత తరపున ప్రశ్నించే గొంతుగా మీ వాణి బాని ని ప్రభుత్వంతో పోరాటం చేస్తారని, మచ్చలేని నాయకుడు రాకేష్ రెడ్డి ని మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

## ధ్యాన మందిరానికి నిధులు కేటాయిస్తాం: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో బౌద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహార్‌ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు.ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.



# ప్రధాన పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు

**- ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి తాడిశెట్టి క్రాంతికుమార్**

**హసన్‌పర్తి, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను తాడిశెట్టి క్రాంతి కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం హన్మకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెూటల్ లో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో విద్యావంతులైన పట్టభద్రుల ఓట్లతో ఎన్నుకోబడే ఎమ్మెల్సీనీ నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన వారిని ఎన్నుకోవాలని, ప్రజల మౌలిక రంగాలైన విద్య, వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక విజన్ కలిగిన నాకు ఓట్లు వేసి శాసనమండలికి పంపిస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణలో ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో చైతన్యంతో ఎన్నుకోవాల్సి పట్టభద్రుల ఎన్నికల్లో చొరబడి ప్రజలను ప్రలోభాలకు గురిచేసే ప్రధాన పార్టీలో పోటీలో పెట్టిన అభ్యర్థులను



ఓడించి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పెద్దల సభలో సామాజిక దృక్పధం కలిగిన వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి మాట్లాడుతూ నైతిక విలువలు, ప్రజల మేలు కోసం నిరంతరం పోరాటం చేసే క్రాంతికుమార్ కు పట్టభద్రులు పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డబ్బు, ప్రలోభాలమయమైన రాజకీయాలను మార్చాలంటే క్రాంతికుమార్ లాంటి విద్యావంతులను, సామాజిక బాధ్యత గలవారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ గడిచిన పదేండ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి పార్టీ ఫిరాయింపులకు ప్రధాన కేంద్రంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని, దేశంలో మతాల మారణహెూమం సృష్టిస్తూ మావోయిస్టుల పేరుతో ఆదివాసులను చంపుతూ, ప్రశ్నించే గొంతుకలను అర్బన్ నక్సల్ పేరుతో అక్రమంగా జైళ్లలో పెడుతున్న బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్లో బి.సి లకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ ఊసే తీయడం లేదని, బి.సి లకు మోసం చేయచూస్తున్న కాంగ్రెస్ ను కూడా పట్టభద్రులు ఓడించాలని, సామాజికన్యాయం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చే విజన్ కలిగిన విద్యావంతుడు తారిశెట్టి క్రాంతికి ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, విముక్త చిరుతల కక్షి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కొంగ వీరాస్వామి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, వివిధ సంఘాల నాయకులు చింతకింది కుమారస్వామి, చాపర్తికుమార్ గాద్దే ఏదునూరి రాజమౌళి, సాగంటి మంజుల, దేవిక, సింగారపు అరుణ, ధారబోయిన సతీష్, తాడిశెట్టి కార్తీక్, రాజేశ్వర్ రావు, జన్ను సాంబయ్య, గురిమిళ్ళ రాజు, తాడూరి మోహన్, జూకంటి రవీందర్, శోభ, నలబోల అమర్, సంజయ్, ఎతిపతి నితిన్, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్ కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రతి బడి - అమ్మ ఒడి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ.25 వేలలోపు ఖర్చయ్యే పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే చేపడతాయి.అంతకు మించి, రూ.లక్ష వరకు ఖర్చయ్యే పనులకు ఎంపీడీవో, రూ. లక్ష దాటిన పనులకు జిల్లా కలెక్టర్ల అనుమతిలో చేపట్టాల్సి ఉంటుంది. పాఠశాలల్లో కిటికీలు, తలుపులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతులను ఆయా కమిటీలు చేపట్టనున్నాయి. ఇందుకవసరమైన దాదాపు రూ.600 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. సంఘాల మహిళలపై భారం పడకుండా ఆదర్శ కమిటీలు చేపట్టే పనులకు రూ.25 వేలు అడ్వాన్సుగా ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటితోపాటు పాఠశాల విద్యార్థులకు అవసరమైన యూనిఫారాలను కుట్టే పనులను కూడా సర్కారు స్వయం సహాయక సంఘా లకే అప్పగించింది. దీంతో వాటిల్లోని మహిళలకు స్థానికంగా ఉపాధి దొరు కతుందనీ, అంత మేరకు ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఈసారి బడిబాట కార్యక్ర మాన్ని కూడా తల్లుల కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందనీ, తల్లుల పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే ఆడ పిల్లల సంఖ్య కూడా పెరుగు తుందని భావిస్తోంది. తద్వారా ప్రయివేటు బడు లపై మోజును తగ్గించట మేగాక నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించటంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అంచనా వేస్తోంది.

## ఇప్పటికే 310 సీట్లు దాటాం

(మొదటి పేజీ తరువాయి)

శరద్ పవార్‌కు కూతురిని ఈ స్థానంలో చూడాలని తపన ఉంది. ఇక సోనియా గాంధీ తన కుమారుడు ఎప్పటికైనా ప్రధాన మంత్రి కాకపోతాడా అనే ఆశ ఉంది. స్టాలిన్, మమత బెనర్జీ ఈ విధంగా పలువురికి వారి వారి రాజకీయ వారసులే అధికారంలోకి వచ్చి తీరాలనే ఆరాటం ఉందని విమర్శిం చారు. ప్రతిపక్షాలకు రిజర్వేషన్లపై రాజకీయ ఆలోచనలు తప్పితే మరో దృష్టి లేదన్నారు. ప్రతి పక్షాలు తమ ఓటు బ్యాంకుల భద్రతకు చివరికి ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల రిజర్వేషన్ కోటాకు కూడా గండిపె డుతున్నాయని మండిపడ్డారు. రాహుల్ బాబాకు, అఖిలేష్ యాదవ్‌లు ఓటు బ్యాంకు రాజ కీయాలతో కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారని వారు ఓ వర్గాన్ని ఎంచుకుని ప్రయోజనాలు కల్పి స్తారని, ఈ క్రమంలో కోట్లాది మంది బడుగు వర్గాల కోటాలకు ఎసరు పెట్టిన వారవుతున్నారని విమ ర్శించారు. కాంగ్రెస్‌కు సరైన విధానాలు అంటూ ఏమీ లేవు. పాకిస్థాన్ నేతలు పిఒకె తమది అంటా రు. ఇక ఇదే వరుసలో కాంగ్రెస్ నేతలు బయలుదేరి పాకిస్థాన్‌ను ఏమి అనవద్దు, వారి వద్ద ఆటం బాంబు ఉందంటారని అంటే వారు ఏం చేసినా మనం చూస్తూ కూర్చోవాలనేదే ఈ పార్టీ సందేశమా అని ప్రశ్నించారు. బిజెపి వారికి అణుబాంబులు ఇతరత్రా ధమ్కీలతో భయపడే స్థితి లేదని అమిత్ షా చెప్పారు.పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే, దీనిని మనం ఖచ్చితంగా వెనకకు తీసుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ గూండాల్లారా ఖబర్దార్..!

**- హెచ్చరించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



**హైదరాబాద్, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని.. దాడులకు బెదిరేది లేదని.. మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వనపర్తి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి గురువారం హత్యకు గురయ్యారు. హత్యాకాండపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం, మంత్రి అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతున్నాయని.. ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారన్నారు.ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనని.. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాన్ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. మంత్రి అండదండలతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడంతోనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించడంతో పాటు బదిలీ చేయాలన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని.. కొల్లాపూర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి, హెూంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## హత్యా రాజకీయాలు మంచిది కాదు..

(మొదటి పేజీ తరువాయి)

కొల్లాపూర్ ప్రాంతంలో హింసాయుతమైన సంస్కృతి కనబడుతుంది.. గ్రామీణ ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతున్నారు.. చెలరేగిపోతున్నారు.. అయినా పోలీసులు ప్రేక్షపాత్ర వహిస్తున్నారు. అవసరమైతే పికెట్లు, క్యాంపులు ఏర్పాటు చేయాలని డీజీపీని మా నాయకులు కలిశారు అని కేటీఆర్ గుర్తు చేశారు.శ్రీధర్ రెడ్డి హత్యకు గురైనట్టు ఉదయం 5.30కు పోలీసులకు ఫోన్ చేస్తే గంటన్నర తర్వాత వచ్చి ప్రేక్షకపాత్ర పోషించారు. ఈ కేసులో ముందుగా ఎస్ఐని సస్పెండ్ చేయాలి. మా కార్యకర్తలు కూడా రగిలిపోతున్నారు. ఇదే దాడుల సంస్కృతి కొనసాగితే మేం కూడా నియంత్రించలేం. ఈ సంస్కృతి రాష్ట్రానికి మంచిది కాదు. ఇలాగే హత్య రాజకీయాలు కొనసాగితే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టిడికి కూడా వెనుకాడం. శ్రీధర్ రెడ్డి తండ్రిని సముదాయించలేకపోతున్నాం. శ్రీధర్ రెడ్డి హత్య వెనుకాల జూపల్లి కృష్ణారావు ఉన్నాడని కేసు పెడితే, మంత్రి పేరు ఉపసంహరించుకోవాలని పోలీసులు ఒత్తిడి తెస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.హత్యలు, దాడులు, కేసులు, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే బెదిరింపులు, బైండోవర్లు ఇదేనా నీ చిల్లర రాజకీయం అని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సంస్కృతి కొనసాగితే తెలంగాణకు మంచిదికాదు. ఈ హత్య రాజకీయాలకు తెర దించాలి. శ్రీధర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## రాజీనామా చేయకుండానే రాజీలేని పోరు మోడీ కుట్రలు సాగనివ్వను: కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి తాను రాజీనామాకు దిగే ప్రసక్తే లేదని , పదవిలో కొనసాగడమే తన పోరులో భాగం అని, తాను రాజీనామా చేసినట్లు అయితే కాచుకుని ఉన్న శక్తులకు ఇష్టారాజ్యంగా వ్యవహరించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.ఢిల్లీ ఎన్నికలలో ఆప్‌ను ఓడించడం తరం కాదనే ప్రధాని మోడీ కుట్రపన్ని ఇప్పుడు తనను జైలుపాలుచేశాడని కేజ్రీవాల్ విమర్శించారు. అరెస్టు అయితే తాను రాజీనామా చేస్తానని, ప్రభుత్వం పడిపోతుందని మోడి అంచనావేశాడు. అయితే ఈ పన్నాగాలు సాగనిచ్చేది లేదని , మొత్తం ఎక్సైజ్ పాలసీ స్కామ్ కేసు ఓ పెద్ద బూటకం అన్నారు. మద్యం స్కామ్ విలువ రూ 1100 కోట్లు అని బిజెపి వారు ముందుగా చెప్పారు. మరి వందకోట్ల మేరకు స్కామ్ జరిగిందని ఇప్పుడు బిజెపి చెపుతోందని, మరి రూ వేయి కోట్లు ఎటుపోయినట్లు? అని ప్రశ్నించారు.

## దేవుడిపై ఒట్లు వేస్తే... రైతులకు న్యాయం జరగదు..

**- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్,మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** 45 రోజులు గడుస్తున్న కొనుగోలు ప్రక్రియ పూర్తికాకపోవడం.. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన కొనసాగుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి. యాదాద్రి జిల్లాలోని బీబీనగర్ మండలం రాఘవపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి పరిశీలించారు. కొనుగోలు ఆలస్యం కావడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి దగ్గర రైతులు మొర పెట్టుకున్నారు. ఎప్పటికీ కొనుగోలు పూర్తి అవుతుందో తెలియడం లేదని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియలో ప్రతి దశకు కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని, .. అయినా కొనుగోలు సరిగ్గా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ రైతుల పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సీఎంకు రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారింది అని ఆరోపించారు. మాజీ సిఎం కేసీఆర్ గతంలో వరి వేస్తే ఉరి అన్నారని , ఇప్పుడ సిఎం దొడ్డు వడ్లు వేస్తే బొనస్ ఇవ్వము అంటున్నారని అన్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. దేవుడి మీదు ఒట్టు పెడితే రైతుకు న్యాయం జరగదని రేవంత్‌కు చురకలు అంటించారు.



# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### - ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

**హనుమకొండ, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ తెలిపారు.హన్మకొండ జిల్లా సమితి జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ ఆధ్వర్యంలో గురువారం నాడు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మణికంఠ రెడ్డి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు, నిరుద్యోగులు ప్రజల పక్షాన కాక.. తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రక్షాన ప్రశ్నించడానికి మండలికి పంపించినట్లు అవుతుంది అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు విద్యార్థి ,నిరుద్యోగులను మోసం చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి లీకేజీలు, స్కాములు చేసి నిరుద్యోగులను ఇబ్బంది పెట్టింది. ప్రతి ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బీజేపీ పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.బీజేపీ, బీఆర్ఎస్ లు పట్టభద్రులను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలును ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్నలిస్టుగా తీన్మార్ మల్లన్నకు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పక్షాన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము. వారి గెలుపుకు సీరియల్ నెంబర్ 2 పై పట్టభద్రులు ,మేధావులు , విద్యావంతులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాము.ఉద్యోగుల అక్రమ బదిలీలు,నియామకాలు, అక్రమ ప్రాజెక్టుల ఆమోదం తదితర అంశాలపై విజిలెన్స్ దాడులకు ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఆ విజిలెన్స్ దాడుల రిపోర్టును బహిర్గతం చేయాలని,







దాంతోపాటుగా వీసీపై సిబిఐ ఎంక్వయిరీ చేపట్టాలని అన్నారు కాకతీయ యూనివర్సిటీ విసీగా 2021 మే లో బాధ్యతలు చేపట్టిన తాటికొండ రమేష్ ప్రొఫెసర్ గా 10 ఏళ్ళు అనుభవం లేకున్నా పైరవీలతో విసీగా ని మింపబడ్డారని, అప్పటి రిజిస్టర్ శ్రీనివాస రావు తో కలిసి ప్రొఫెసర్ల ప్రమోషన్లలో అక్రమాలకు పాల్పడ్డారని అనేక విమర్శలు వచ్చినాయి అన్నారు. రూల్స్ కు విరుద్ధంగా 16 మంది అడ్జంట్ ఫ్యాకల్టీలకు సుమారు నెలకు 8 లక్షలు చెల్లించారని, ఎలాంటి క్లాసులు బోధించని ప్రొఫెసర్లకు సుమారు 98 లక్షలు చెల్లించారని వారు విమర్శించారు. మరోవైపు కాకతీయ యూనివర్సిటీ భూములను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమిస్తున్న చూసి చూడనట్లుగా వ్యవహరించాడన్నారు. ఫేక్ ప్రాజెక్టుల పేరిట డబ్బులు వసూలు, ఆర్ట్స్ కాలేజీ విద్యార్థుల ఫీజుల రూపంలో యూనివర్సిటీ కి రావాల్సిన సుమారు 5 కోట్ల రూపాయలు స్వాహా కు గురి చేసిన వారితో విసీ కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు కూడా వినిపించాయి అన్నారు. యూనివర్సిటీలో అక్రమ నియామకాలు చేపట్టడంతో పాటు, గిట్టని వారిపై కక్ష్యసాధింపు చర్యలు చేపట్టడంతో పాటు యూనివర్సిటీకి రాకుండా లాడ్జి నుంచే పాలన సాగించేవాడని మండిపడ్డారు. న్యాక్ బృందం యూనివర్సిటీని సందర్శన సమయంలో తప్పుడు సమాచారం ఇవ్వడం, అర్హులైన ప్రొఫెసర్లకు పదోన్నతులు ఇవ్వకుండా జాప్యం, అనర్హులకు పదోన్నతులు ఇవ్వడం, ఆయనకు అనుకూలమైన వ్యక్తికి మూడు విభాగాల్లో ఇంచార్జి బాధ్యతను అప్పగించడంల వీటన్నింటి పైన విజిలెన్స్ దాడులతో పాటు సిబిఐ విచారణ చేపించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలో చరిత్ర గలిగిన యూనివర్సిటీలలో కాకతీయ యూనివర్సిటీ ఒకటి, ఎంతోమంది మేధావులు తయారుచేసి, ఎన్నో ఉద్యమాలకు నిలయంగా నిలిచింది. అటువంటి యూనివర్సిటీకి ఇప్పుడున్న వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న తాటికొండ రమేష్ పై క్రిమినల్ కేసులను బనయించాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర సహాయకార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ, యూనివర్సిటీల భాద్యులు రెహమాన్, హన్మకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు భాషబోయిన సంతోష్, శరత్, నాయకులు, కసరబోయిన రవితేజ, వేల్పుల చరణ్ , సీపతి వినయ్, వెంకట్ , నర్సింహా, సన్నీ, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### - కలెక్టర్ సిక్తా పట్నాయక్

**హనుమకొండ ప్రతినిధి, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు, విత్తన వ్యాపారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని వ్యాపారులను ఆదేశించారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణకు ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ విస్తృత తనిఖీలను నిర్వహిస్తుందని, నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. రైతులకు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలను నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా చర్యలు ఉంటాయన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. తెల్ల గుడ్డ సంచుల్లో ప్యాకింగ్ చేయబడిన విత్తనాలు, లైసెన్సు పొందిన ఒరిజినల్ విత్తన ప్యాకెట్లను అనుకరించడం, ప్యాకింగ్ లేకుండా అమ్మే విత్తనాలు, అనుమతులు లేని మోసపూరిత వ్యక్తులు రాత్రికి రాత్రే విత్తనాలను చేరవేస్తూ విక్రయించడం, విడిగా ప్యాకింగ్ లేకుండా విత్తనాలను విక్రయించే వారి పట్ల రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ముఖ్యంగా పంటల సీజన్ కావడంతో పత్తి, మిరప లోనే నకిలీ విత్తనాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రైతులకు ప్రతి విషయంలో, విత్తన సరఫరా నుండి పండిన పంట సేకరించడం వరకు రైతుల శ్రేయస్సు, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ. భారీ, వ్యవసాయ శాఖ





జెడి రవీందర్ సింగ్, వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులతో పాటు విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**వరంగల్ ప్రతినిధి, మే 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఏఆర్ఓలకు దిశా నిర్దేశం చేసిన ఆర్ఓ.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కు ఏర్పాట్లు చేయాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు.జూన్ 4వ తేదీన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుపనున్న దృష్ట్యా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారు లతో కలెక్టర్ సమావేశమై ఎన్నికల సంఘం నిబంధనల ఖచ్చితంగా పాటిస్తూ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని కౌంటింగ్ సెంటర్ల వద్ద మూడు అంచల భద్రత వ్యవస్థ అమలు, కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియ, కౌంటింగ్ కు సంబంధించిన సమాచారం పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియపరచడం, తదితర అంశాలపై కూలంకషంగా వివరించారు.కౌంటింగ్ సిబ్బందికి సంబంధిత జిల్లాలలోని జిల్లా రిటర్నింగ్ అధికారుల ద్వారా మొదటి దశ రాండమైజేషన్ , రిటర్నింగ్ అధికారి సమక్షంలో రెండవ విడత రాండమైజేషన్, రెండవ రాండమైజేషన్ పూర్తికాగానే సంబంధిత ఏఆర్వోలు వారి వారి కౌంటింగ్ సిబ్బంది గుర్తింపు కార్డులు రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుండి తీసుకోవాలన్నారు. కౌంటింగ్ రోజున సాధారణ పరిశీలకుల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు కార్డు




కలిగి ఉన్న వారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు.ఆయా సహాయ రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ హాల్లో అవసరమైన బ్యారికేడింగ్, టేబుల్లు కంప్యూటర్లు స్టేషనరీ తదితర మెటీరియల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సాధారణ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ తెరచి ముందుగా ఈ టి పి బి ఎస్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు తరువాత ఈవీయంల ఓట్ల లెక్కింపు చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అశ్విని తానాజీ వాకడే, రోహిత్ సింగ్, వెంకన్న, నారాయణ, మంగీలాల్,, డి ఆర్ ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, తాసిల్దారులు మహమ్మద్ ఇక్బాల్, విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో వడదెబ్బతో వ్యక్తి మృతి



**బయ్యారం,మే 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ పరిధిలోని గంగబజార్ లో సాదు మురళి సుమారు(30) వడదెబ్బతో గురువారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్నేండ్ల నుండి మృతుడు తాపీ పనిలో కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.వచ్చే కూలి తో తల్లినీ పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, నేటి వరకు తను తన తల్లి నివసించడానికి సరైన ఇల్లు లేదు,రోజు మాదిరిగా తాపీ పనికి వెళ్తు ఎండ తీవ్రతకు తట్టుకోలేక తట్టుకోలేక వడదెబ్బతో మృతి చెందినట్లు పేర్కొన్నారు.నిరుపేద కుటుంబం కావడంతో కాలనీ వాసులు చందాలు వేసుకొని మృతుడికి దహన సంస్కారాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ తల్లి రోధన హృదయ విధారకంగా మారింది కన్న కొడుకు కుటుంబ సభ్యులు ఎవరు లేకపోవడంతో తన మనగడా ప్రశ్నార్థకంగా మారిందని చుట్టుపక్కల కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం ఆ తల్లికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

### - పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూర్, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రచార కార్యక్రమంలో పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి ఆదేశాల మెరకు తిరుమలగిరి గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవిందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రవీందర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న కు రెండో నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు.గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్ల దగ్గరికి వెళ్లి ప్రచారం చేస్తూ మల్లన్న ప్రజా సమస్యలపై ప్రశ్నించే ధైర్యం ఉన్న నాయకుడు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజులలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలకు పిఆర్సి ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ బూర రాజెందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరె నగేష్, మాజీ ఉపసర్పంచ్ మిరియాల కుమార్,బూర సంతోష్, యూత్ ప్రధాన కార్యదర్శి గురిజాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

### - ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి

**సంగెం, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు 2 నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ కళావతి అన్నారు.సంగెం మండల కేంద్రంలోని ఎంఎల్సీ ఓటర్ల దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రజా సమస్యలపై ప్రశ్నించే ధైర్యం ఉన్నా నాయకుడుఅని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయ్ రోజులలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు , ప్రభుత్వ ఉద్యోగులకు పి ఆర్ సి ఇవ్వటం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమంలో సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టిపల్లి రమేష్ ,ఎంపీటీసీ మెట్టిపల్లిమల్లయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు , ఎంఎల్సీ బూత్ఇంచార్జిలు ఆగపాటి రామకృష్ణ , గుండేటి రాజేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి సాంబయ్య, మునుకుంట్ల మోహన్, మునుకుంట్ల శ్రీను , తేలుకలపెల్లి అనిరుధ్, ఉండిల మల్లిఖార్జున్ ,మెట్టిపల్లి కృష్ణ, పులి రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ నమోదు: కలెక్టర్ భవేష్ మిశ్రా





**భూపాలపల్లి, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో నకిలీ విత్తనాలు నియంత్రణ చర్యలపయో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ రైతులకు డీలర్లు, ఫెర్టి లైజర్ షాపు యజమానులు నకిలి, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించొద్దని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లైతే అలాంటి వారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం నడుచుకోవాలని రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లోకి నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలు జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి రోజు జిల్లాలో ఏదో ఒక చోట ఫెర్టి లైజర్ షాపులలో వ్యవసాయ శాక అధికారులు తనిఖీలు చేపట్టి నివేదిక అందజేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్క్ పోర్స్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నకిలి విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టించే అవకాశం ఉందని అక్రమంగా విత్తనాలు, ఎరువులు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు రశీదు తప్పకుండ ఇవ్వాలని రశీదులో రైతు పేరు, ఏ కంపనీ విత్తనాలు అనే విషయాలు తప్పకుండ రాయాలని, రైతు నుండి సంతకం తీసుకోవాలని, పత్తి విత్తనాలు స్టాక్ షాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపించాలని రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. ఓ.ఎల్.ఏం.ఎస్ పోర్టల్ లో విత్తనాల వివరాలు ప్రతి నెల 5వ తేదీన స్టాక్ అమ్మకం వివరాలను నమోదు చేయాలని తెలిపారు. గత సంవత్సరం విత్తనాలు, పురుగు మందులు ఏవైన నిల్వలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. మన జిల్లా మహా రాష్ట్ర, ఛత్తీష్ ఘడ్ సరిహద్దు జిల్లా కావడంతో కొంత మంది దళారులు ముఠాలుగా ఏర్పడి రైతులకు తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అలాంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్ల తో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, వ్యవసాయ అధికారులు, ఫెర్టి లైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు, పచ్చిరొట్ట, పిల్లి పెసర విత్తనాల పంపిణీ

**- కురవి మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్**

**- అగ్రోస్ సీఈఓ రాధాకృష్ణ**




**కురవి, మే23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో గురువారం మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా సంస్థఆధ్వర్యంలో పచ్చి రొట్ట, జీలుగు, పిల్లి పెసర విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ విత్తనాల ప్రయోజనం పంటలలో దిగుబడి పెంచడానికి భూ సారాన్ని పెంచడానికి దోహదపడుతుందని, పశువుల ఎరువు లేని పరిస్థితులను బట్టి ఈ సాధన ఉపయోగించి భూసారాన్ని పెంచుకుని అధిక దిగుబడులు తేవాలని రైతులకు సూచించారు. చౌడు భూములు సారవంతంగా మారడానికి ఈ పచ్చి రొట్ట విత్తనాలు బాగా ఉపయోగ పడతాయని తెలిపారు. 30కేజీ జీలుగు విత్తనాలు సబ్సిడీ పోను రైతు చెల్లించవలసింది 1116 రూపాయలు,20కేజీల పిల్లి పెసర విత్తనాలు సబ్సిడీ పోను రైతు చెల్లించ వలసింది 1084 రూపాయలు,విత్తనములు తీసుకునే రైతులుపాస్ బుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్సు తప్పని సరిగా తీసుకొని రావాలని వారు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, అగ్రోస్ సీఈఓ రాధాకృష్ణ, ఏఈ ఓ పున్నమి, కురవి మండల రైతులు పాల్గొన్నారు.

# సింహాచలంలో హ్యూమన్ రైట్స్ ద్వితీయ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

**- మహబూబాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండికట్ల శ్రీనివాసాచారి**



**బయ్యారం, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా హెచ్ ఆర్ సి ( ఐ) ద్వితీయ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా హెచ్ ఆర్ సి(ఐ )ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి కట్ల శ్రీనివాసా చారి కోరారు. దేశ ప్రజలకు హక్కులు, కర్తవ్యాల పై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశానికి సేవలందించడంలో హెచ్ ఆర్ సి (ఐ)తనదైన ముద్రను వేసుకుందని పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీన హెచ్ ఆర్ సి (ఐ) ద్వితీయ వార్షికోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం కేంద్రంగా సింహాచలంలో ఎస్ ఎన్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు, వివిధ రాష్ట్రాల నుంచి ఆ సంస్థ అధ్యక్ష,కార్యదర్శులు అలాగే జిల్లా కార్యదర్శి టీ.వి పుల్లం రాజు హాజరవుతారని అన్నారు. ఈ వార్షికోత్సవంలో హెచ్ ఆర్ సి (ఐ )ద్వారా బాధితులకు అండగా నిలిచిన వారినీ సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమస్త సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వార్షికోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# తీన్మార్ మల్లన్నకు సిపిఐ, ఎఐటియుసి సంపూర్ణ మద్దతు...

**- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ సంపూర్ణ మద్దతు - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య**




**ఇల్లందు, మే23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియా కూటమి బలపరిచిన ఉమ్మడి వరంగల్,నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు సిపిఐ రాష్ట్ర కమిటీ, ఏఐటియుసి సంపూర్ణ మద్దతును ప్రకటించింది. తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య కోరారు. సీపీఐ, సిపిఎం, మిత్రపక్షాలు బలపరిచిన వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఆయన సిపిఐ ఆఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగులను నిలువునా ముంచిన బిజెపి బిఆర్ఎస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. జర్నలిస్టు వృత్తిని ఆయుధంగా మలుచుకొని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కడుతున్న మల్లన్న లాంటి ప్రశ్నించే గొంతుకలు చట్టసభల్లో ఉంటేనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని, మల్లన్న చట్టసభకు పంపించాల్సిన బాధ్యత పట్టబద్రులదేనని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో పదేళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ దొందు దొందేనని రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం కోటి ఉద్యోగాలను తొలగించి ఉద్యోగస్తులు రోడ్డు పాలు చేసిందని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లలో లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటలాడేరని విమర్శించారు. ఈనెల 27న జరిగే ఉప ఎన్నికల్లో పట్టపద్రులు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీన్మార్ మల్లన్న ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రశ్నించే గొంతుక తీర్మాన్ మల్లన్న ప్రజలను చైతన్య పరుస్తు అవినీతి తిమంగలాలను తన మీడియా ద్వారా ఎండగట్టే మల్లన్నకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతు సింగరేణిలొ విధులు నిర్వహిస్తున్న యువకార్మికులు గ్రాడ్యుయేట్లు తమ ఓటు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గేలిపించాలని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య అన్నారు తమ ఓటు ద్వారా మతోన్మాద ఫాసీస్టు విధానాలు అవలబింస్తున్న బిజెపి కి చెంప పెట్టు కావాలని పది సంవత్సరాలు నిరుద్యోగ సమస్యను పెంచి పోషించిన బిఆర్ఎస్ కు చరమగీతం పాడాలని వారు గ్రాడ్యుయేట్ లకు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలొ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్,వల్లాల రాజమోగిలి, షేక్ వలి, ఈర్ల రవి, జంగంపల్లి మోజెస్,కనకతార, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







**గంగాధర, మే 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లింగంపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ పోచమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. రామడుగు మండలం మోతె గ్రామంలో జరుగుతున్న శ్రీపద్మావతి అలర్మేల్ మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. గంగాధర మండలం ముప్పిడినర్సయ్యపల్లి గ్రామానికి చెందిన మచ్చ రాజు-నర్మద గార్ల కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్యాలలో గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు

**చిట్యాల, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర అంబెద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అద్యక్షతన గౌతమా బుద్ధుని 2568 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ . జీవకోటికి ప్రేమ తత్వాన్ని బోధనలు చేసి, సంపాదన, జీవితం శాశ్వతం కాదు మంచి తనం ఒక్కటే శాశ్వతంగా నిలుస్తుందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగం రచనకు ప్రేరణ అయిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలనుఅందించడాని తెలిపారు. పూర్వజన్మ పునర్జన్మ లను వర్ణాశ్రమ ధర్మాలను బలపరిచే కర్మ సిద్ధాంతాలను నమ్మవద్దని చెప్పారన్నారు. తన జీవిత మంతా వనాలలో,ప్రజల మధ్య బోధనలు చేస్తూ గడిపేవాడిని అన్నారు . దేవుడు లేడని స్వయం శక్తి పై నమ్మకం ఉంచాలని తెలిపారు. సత్య నిరూపణ కోసం ఎవరినైనా దిక్కరించమన్నది, తాను చెప్పిన దానిని కూడా తప్పని భావిస్తే తిరస్కరించమని ప్రతి దానిని నిరూపణ చేసుకోకుండా ఆచరించ వద్దనీ చెప్పారన్నారు. ఇలాంటివి ఇంకా ఎన్నో చెప్పారని, 84 వేల ప్రవచనాలు చేసిన మహనీయుడు గౌతమ బుద్ధుడు అని తెలిపారు. ఈ మహానీయుడు దేశానికి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ,ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్. ఉపాధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్. నాయకులు గుర్రం రాజమౌళి.మైదం మహేశ్ కట్కూరి మొగిలి గడ్డం సదానందం.సంధ్యతదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నకు వికలాంగ పట్టభద్రుల మద్దతు

**- వికలాంగుల సంక్షేమ శాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**





**ఖమ్మం, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సంక్షేమశాఖ, కార్పొరేషన్ ని ఏర్పాటు చేయడమే కాకుండా విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇచ్చి వికలాంగులను ఆదుకున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ మర్చిపోమని పట్టభద్రుల ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు వికలాంగ పట్టభద్రుల సంపూర్ణ మద్దతు ఉంటుందని వికలాంగుల సంక్షేమ శాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. వికలాంగులకు ఆర్థిక సహకారం, హక్కులు, సంరక్షణ, జీవన భద్రత, మెరుగైన విద్య, వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాలు పొందేలా.. ఇలా ఎన్నో చట్టాలను కాంగ్రెస్ పార్టీ చేసిందని అన్నారు.ఖమ్మం ప్రకాష్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యంగుల అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి కుంచం ఉప్పలయ్య అధ్యక్షతన గురువారం జిల్లా వికలాంగ పట్టభద్రుల ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 8 వేల 200 పైచిలుకు వికలాంగ పట్టబద్రుల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకేనని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో ఉన్న వికలాంగులను కంటికి రెప్పలా కాపాడు కుంటాం, అన్నీ వేళలా అండగా ఉంటాం అని, తీన్మార్ మల్లన్ననీ మొదటి ప్రాధాన్యత ఓటుతోనే అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... దేశంలో కోట్ల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్రం ఏర్పడగానే మొదటి ఉద్యోగం వికలాంగ సోదరికే ఇచ్చారని ఖమ్మం జిల్లా పట్టభద్రులు ఏకమై తీన్మార్ మల్లన్నని గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే వికలాంగుల సంక్షేమం చూసుకోవడాని కార్పొరేషన్ చైర్మన్‌గా వీరయ్యని నియమించిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు. జిల్లా కాంగ్రెస్ దివ్యాంగుల అధ్యక్షుడు కుంచం ఉప్పలయ్య మాట్లాడుతూ... మానవులు అందరిలో వికలాంగుల మనో సంకల్ప బలం గొప్పది, అమూల్యమైన ఓటును ఒకటో నెంబర్ గుర్తుకు వేసి తీన్మార్ మల్లన్న ని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులుగా చైతన్యను, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా జంగిపల్లి ఉప్పలమ్మను, ఉపాధ్యక్షురాలిగా సుకన్యను, వైరా మండలం అధ్యక్షురాలుగా సుజాతను, ముదిగొండ మండలం ఉపాధ్యక్షుడు ఉపేందర్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడు మహ్మద్ జావెద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొర్రి దయానంద్, నూకపోగు కోటి, ఈడబోయినసురేష్,చెరుపల్లిశ్రీను తదితర దివ్యంగ మిత్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



**బయ్యారం, మే 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ, మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గణేష్ మాట్లాడుతూ మండలంలో 1253 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సమాజ సేవ కోసమే పార్టీలో చేరారని ఉన్నత విద్యావంతుడని,మన మధ్యనే ఉండే ఇ లాంటి అరుదైన నాయకులు చట్టసభల్లో ప్రవేశించినట్లయితే తమ సమస్యలు చేపుకొలేని లక్షల మంది నిరుద్యోగుల గళమై గర్జిస్తాడని, ప్రశ్నించే గొంతుక వైపు పట్ట భద్రులు నిలిచి మండల పట్టభద్రులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అభూత కల్పనలకు తావివ్వకుండా ఉండాలని విజ్ఞతతో తమ ఓటు వినియోగించుకోవాలని కోరారు. మాయదారి మల్లన్న మాటలు గడప దాటవని ,యూట్యూబ్ జర్ణలిజంతో ప్రతి ఒక్కరినీ బ్లాక్ మెయిల్ చేసి కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నీలారపు సంపత్,రేఖా యాకయ్య , మండా నవీన్ , కీర్తి ఉదయ్, కంబాల లెనిన్, దావ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్**









**డోర్నకల్, మే23(పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడ మండలంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మరిపెడ పట్టణంలోని రెడ్డి పంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అధ్యర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న , మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ,మహబూబాబాద్,ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులు బలరాం నాయక్ ,రామసహాయం రఘురాం రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.బీజేపీ,బీఆర్ఎస్ అభ్యర్థులు నాయకులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పోటీగా ఎక్కడా లేరన్నారు.ఎంపీ ఎన్నికలలో బలరాం నాయక్ కోసం నిరంతరం పని చేశామని,ఇప్పుడు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించటం కోసం పనిచేసి భారీ మెజార్టీ ఇస్తామన్నారు.ఎంపీ బలరాం నాయక్ మరియు ఎమ్మెల్సీ తీన్మార్ మలన్న ఆధ్వర్యంలో మరిన్ని నిధులు తీసుకుని వచ్చి డోర్నకల్ నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు.మల్లన్న కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కష్టపడి పని చేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులరా ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గారిని అఖండ మెజారిటీతోగెలిపిద్దాం,పోయినసారి పట్టభద్రుల ఎన్నికల్లో మల్లన్న ఒంటరిగా పోటీ చేసి ఒక లక్ష అరవై వేలపై ఓట్లు సంపాదించి బిఆర్ఎస్ అభ్యర్థిని గడగడలాడించాడు,ఇప్పుడు మన కాంగ్రెస్ పార్టీ కుటుంబ అండగా ఉంది అందరం కలిసి అఖండ మెజారిటీ అందిద్దాం.ఉద్యోగ, ఉపాధ్యాయ,విద్యార్థి,నిరుద్యోగ, సమస్యల పరిష్కరానికి నిరంతరం పట్టువదలని విక్రమార్కుడు తీన్మార్ మల్లన్న.తీన్మార్ మల్లన్న సాధారణ కుటుంబంలో పుట్టి స్వయం కృషితో ఎదిగి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న పట్టబద్రుడు.ఉద్యోగ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎంప్లాయి ఫ్రెండ్లీ విధానం దేశానికే గర్వకారణం.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతును రాజు చేయటామే ద్యేయంగా అనేక విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పటికే దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది.గత ప్రభుత్వాలు ఏ విదంగా పరిపాలించాయో మీ అందరికి తెలుసు.డోర్నకల్ నియోజకవర్గ పట్టభద్రులు,ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ,మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి లోపాలు పాలుపంచుకోవాలి.తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తప్పులు జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సైతం ప్రశ్నిస్తా.కాంగ్రెస్ పార్టీ నాకు ఆ స్వేచ్ఛ ఇచ్చింది.అన్నా ఒక్కసారి గెలిపించండి మీ తమ్ముణ్ని సేవ చేసుకుంటా.రెండు సార్లు ఓడిపోయి మూడోసారి మీ ముందుకు వచ్చాను.దయతో దీవించండి.పట్టభద్రులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తా.ఈ ఎన్నికల్లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి.గత ఎన్నికల్లో చేసిన తప్పే మళ్ళీ చేయకండి.బ్యాలెట్ పత్రాల పై జై మల్లన్న అని రాయకండి.మనసు పెట్టండి గెలిపించండి.మీ రుణం తీర్చుకుంటా.మీ సమస్యల పోరాటానికి కృషి చేస్తా. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్,జిల్లా జోయింట్ సెక్రటరీ కాసం శేఖర్,జిల్లా నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు తెలిపిన ఖమ్మం జిల్లా టీజేఎస్ నాయకులు



**ఖమ్మం, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**వరంగల్ – నల్గొండ – ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కు మద్దతు తెలుపుతుందని ఖమ్మం జిల్లా తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ పేర్కొన్నది . ఈ సందర్భంగా టీజేఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ వి.బాబు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి , బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా నాయకులు జంగిపల్లి రవి , ప్రసాద్ , లాళ్ల నరసింహారావు , వి.మోహన్ నాగరాజులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

**- సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**



**బయ్యారం, మే 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఓటర్లు ను కోరారు. ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్లగొండ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బయ్యారంలో జరిగిన ప్రచారంలో మాట్లాడుతూ నిరుద్యోగులను నిలువునా ముంచిన బిజెపి బిఆర్ఎస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.జర్నలిస్టు వృత్తిని ఆయుధంగా మలుచుకొని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కడుతున్న మల్లన్న లాంటి ప్రశ్నించే గొంతుకలు చట్టసభల్లో ఉంటేనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని, తీన్మార్ మల్లన్న చట్టసభకు పంపించాల్సిన బాధ్యత పట్టబద్రులదేనని అన్నారు.కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్లు పరిపాలించిన దొందు దొందేనని రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం కోటి ఉద్యోగాలను తొలగించి ఉద్యోగస్తులను రోడ్డు పాలు చేసిందని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లలో లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిందని విమర్శించారు. ఈనెల 27న జరిగే ఉప ఎన్నికల్లో పట్టపద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీన్మార్ మల్లన్న ను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు,ప్రశ్నించే గొంతుక తీర్మాన్ మల్లన్న ప్రజలను చైతన్య పరుస్తు అవినీతి తిమంగలాలను తన మీడియా ద్వారా ఎండగట్టే మల్లన్నకు గ్రాడ్యుయేట్లు తమ ఓటు తో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గేలిపించాలని అన్నా రు.తమ ఓటు ద్వారా మతోన్మాద మను విధానాలు అవలం బిస్తున్న బిజెపికి చెంపపేట్టు కావాలని పది సంవత్స రాలు నిరుద్యోగ సమస్యను పెంచి పోషించిన బిఆర్ఎస్ కు చరమగీతం పాడాలని వారు గ్రాడ్యుయేట్ లకు పిలుపునిచ్చారు.

## కూడా చైర్మన్ వెంకట్రామి రెడ్డిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు దాసరి బిక్షపతి, పరమేశ్వర్

**పరకాల, మే 23(పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల వరంగల్ కూడా చైర్మన్‌గా ఇనగాల వెంకట్రామి రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, డిసిసి హనుమకొండ వివర్స్ సెల్ చైర్మన్ దాసరి బిక్షపతి, పరకాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంట పార్టీ శ్రేణులు, నాయకులు ఉన్నారు.



## వికాస తరంగిణి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**ఖమ్మం, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వికాస తరంగిణి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వికాస తరంగిణి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక జడ్పీ పోలాస్ సెంటర్లో నగర ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలా శ్రీనివాసరావు మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే వేసవి సీజన్లో ఎండ తాపం నుండి కొంత ఉపశమనం కల్పించేందుకు ప్రజలకు చలివేంద్రం, మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికీ సుమారు 5వేల మందికి మజ్జిగ పంపిణీ చేశామని అన్నారు. మానవతా దృక్పథంతో తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శాంతిశ్రీ, ఉషా కన్య, కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణం శ్రావణమాసంలో...



**మరిపెడ, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్ :** గుండెపుడి గ్రామములో గడ్డం వెంకట్ రెడ్డి గడ్డం విద్యాసాగర్ రెడ్డి గడ్డం దామోదర్ రెడ్డి వాళ్ల నాన్న తాత గతంలో గడ్డం అభిరెడ్డి నిర్మించిన ముత్యాలమ్మ గుడి ఇప్పుడు శిథిలావస్థకు చేరుకోగా వారి యొక్క వారసులు గురువారం నాడు ఆగమ శాస్త్రి గార్ల ద్వారా ఈరోజు సందర్శించి అట్టి గుడిని పునర్ నిర్మాణం కోసం మే జూన్ జూలై మూడాలు ఉండడం వల్ల ఆగస్టు నెలలో అట్టి గుడిని పునర్నిర్మాణం కోసం ముహూర్తం నిర్ణయించడమైనది కావున గ్రామ ప్రజలు సహకరించగలరుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు తథ్యం

**సంగెం, మే 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కొరకై ప్రచార నేపథ్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టబద్రుల ఇన్చార్జిలు కత్తెరపల్లి దామోదర్, యార బాలకృష్ణ ,జున్న రాజు, మాట్లాడుతూ బిట్స్ పిలానీ లో విదభ్యాసం పూర్తి చేసి అమెరికాలో ఉన్నత ఉద్యోగం ఉంది ఏడు సంవత్సరాల పాటు పని చేసిన తర్వాత ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ ధ్యేయంగా ఎమ్మెల్సీ బరిలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టబద్రులుగా మనమంతా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు పట్టబద్రుల సమస్యలపై మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలంటే ప్రశ్నించే గొంతుకగా రాకేష్ రెడ్డిని గెలిపించాల్సినటువంటి అవసరం మనందరి మీద ఉన్నదని ఈ సందర్భంగా కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పల్లి బఠానీ బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్నకి అలియాస్ (చింతపండు నవీన్) ఓటు వేయవద్దని కోరారు.ఎందుకంటే 56 కేసుల్లో నేర చరిత్ర కలిగి ఉన్న ఒక క్రిమినల్ తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తికి ఓటు వేసి వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అదినేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నిరుద్యోగ భృతి ఇస్తున్నామని సభలలో చెబుతుంటే ఇంకోపక్క నిండు అసెంబ్లీలో గౌరవ మన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క నిరుద్యోగ భృతి లేదు అని చెప్పడంతో అసలు నిరుద్యోగ భృతి ఉన్నదా? లేదా? అనే విషయంపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పట్టభద్రులను ఓటు అడగాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు పట్టభద్రుల క్లస్టర్ ఇన్చార్జీలు పెండ్లి పురుషోత్తం రెడ్డి మునుకుంట్ల చంద్రశేఖర్ బొమ్మల శంకర్ చిర్రా రాజకుమార్,యర రంజిత్ కుమార్ కాగితాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ రంగాన్ని లాభసాటి చేయడంలో ప్రభుత్వం అనుసరించే విధానాలు

**- సారంపల్లి మల్లారెడ్డి**

**బయ్యారం, మే 23(పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయ ప్రణాళిక-శాస్త్రీయ పద్ధతి 2014 నుంచి క్రమంగా రాష్ట్ర వ్యవసాయ ప్రణాళికను తగ్గిస్తూ గత ప్రభుత్వం 2020 నుంచి పూర్తిగా నిషేదిం చింది. ప్రణాళికలేని అరాచక వ్యవసాయ ఉత్పత్తికి దోహదం చేసింది. ముఖ్యమంత్రి ప్రకటనే వ్యవసాయ ప్రణాళికగా నాటి అధికారులు ఆమోదించారు. వ్యవసాయ పరిశోధనలు, పంటల ధరలు, హార్టికల్చర్ పంటల ఉత్పత్తి పెంపుదల, ఆహార ధాన్యాల ఎగుమతులు - దిగుమతులపై ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికగానీ, అజమాయిషిగానీ లేదు. ఎరువులు, విత్తనాలు, ప్రకృతి వైపరీత్యాలు, బడ్జెట్ మొదలగు అంశాల ప్రస్తావన ప్రణాళిక నుంచి తొలగించి వేశారు. వ్యవసాయ శాఖ రైతులు పండించిన పంటలపైనే సమాచార సేకరణ చేశారు తప్ప, రాష్ట్రంలో గల మౌలిక వసతులను పరిగణలోకి తీసుకోలేదు. వాటిని సద్వినియోగం చేసి ఉత్పత్తిని, ఉత్పదకతను పెంచడానికి కనీస కృషి చేయలేదు.డిసెంబర్ 2023న రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితుల్లో మార్పు వచ్చింది. క్యాబినేట్ సమావేశం జరపడానికి ప్రధాన ఎన్నికల కమిషన్ అంక్షలు పెట్టడం వలన కొన్ని సమస్యలకై పరిమితమై చర్చించింది. వ్యవసాయ ప్రణాళిక, రుణమాఫీ, ఖరీఫ్ ప్రణాళిక తదితర అంశాలపై పాక్షికంగా చర్చించారు. మరో 15 రోజులలో తొలకరి రాబోతోంది. ఇప్పటికే కొన్ని జిల్లాలలో విత్తనాలు వేయడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం సమగ్రమైన 'వ్యవసాయ ప్రణాళిక'ను రూపొందించాలి. అందులో రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి. గత రెండేండ్ల భూ వినియోగంతోపాటు రానున్న 2024-25 సంవత్సరాల వాస్తవాలు, లక్ష్యాలు ప్రకటించాలి. గత మూడేండ్లలో పండిన పంటలు, ఉత్పత్తి, ఉత్పాదకత, జిల్లాల వారీగా ప్రకటించాలి. భూసార పరీక్షలు జరిపి అందరికి 'సాయిల్ హెల్త్ కార్డులు' ఇవ్వాలి. ఇవి మూడేండ్ల వరకు పనిచేస్తాయి.రాష్ట్రం అవసరాలకు తగిన ఆహార ఉత్పత్తులను పండించడం లేదు. పప్పులు, నూనెగింజలు, కూరగాయలు, ఆకుకూరలు, పంచదార, సుగంధద్రవ్యాలు(ఉల్లి, వెల్లుల్లి), పండ్లు, హార్టికల్చర్ ఉత్పత్తులు దిగుమతులు చేసుకుంటున్నాము. మన రాష్ట్రంలో వీటన్నిటిని ఉత్పత్తి చేయడానికి తగిన భూ, భౌతిక వనరులు ఉన్నాయి. పైగా రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు విత్తనాలు సరఫరా చేస్తున్నాము. మన రాష్ట్రంలో ఒక పంటపై 20 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం. నాణ్యతగల విత్తనాలను రైతులకు అందుబాటులో పెట్టి మిగిలిన విత్తనాలను ఎగుమతులు చేయాలి. గత వ్యవసాయ శాఖ 'విత్తనగోదాం' గా తయారు చేస్తానని ప్రకటనలు చేశారే తప్ప ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. కంపెనీల మోసాలకు తట్టుకోలేక విత్తనాల రైతులు భూములు కోల్పోవడమేకాక ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విత్తన చట్టం తెచ్చి ఆ రైతులకు రక్షణ కల్పించాలి.

### కల్తీ విత్తనాల సమస్య

రాష్ట్రంలో ఏటా 4, 5 లక్షల ఎకరాల్లో కల్తీ విత్తనాల వల్ల పంటలు దెబ్బతింటున్నాయి. చట్టం లేకపోవడంతో రైతులు నష్ట పోతున్నారు. నాణ్యత లేని విత్తనాలు అనగా ఆడ, మగ విత్తనాల మధ్య తక్కువ పాలినేషన్ చేసి విత్తనాలు తయారు చేయడం వల్ల ఉత్పాదకత దెబ్బతింటున్నది. ఎఫ్-1 విత్తనాలు, హైబ్రిడ్ విత్తనాలు, సర్టిఫైడ్ విత్తనాలు, అధికోత్పత్తి వంగడాలు, వీటికి ధృవీకరణ పత్రం కంపెనీలే ఇస్తున్నాయి. సొంత ధృవీకరణ వల్ల విత్తనాల "జర్మినేషన్" 60 శాతం లోపే ఉంటున్నది. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో విత్తన ధృవీకరణ వ్యవసాయ విశ్వ విద్యాలయం



ద్వారా నిర్ణయించిన కమిషన్ ద్వారా "విత్తన ధృవీకరణ పత్రం" ఇచ్చారు. తిరిగి దానిని పునరుద్ధరించాలి. విత్తన కంపెనీకి, రైతుకు కుదించిన ఒప్పంద పత్రం రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ వద్ద డిపాజిట్ చేయాలి. విత్తన రైతుకు కావాల్సిన రుణాలు, వ్యవసాయ సలహాలు ఉచితంగా అందుబాటులో పెట్టాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల పర్యవేక్షణ కింద విత్తనోత్పత్తి, పరిశోధన కేంద్రాలు పని చేయాలి. ఆ విధంగా ఉత్పాదకతలను పెంచాలి.

### హార్టికల్చర్

తెలంగాణలో ప్రస్తుతం 6.5 లక్షల ఎకరాలలో హార్టికల్చర్ పంటలు పండిస్తున్నారు. దీని లక్ష్యాన్ని 15 లక్షల ఎకరాలకు పెంచాలి. ప్రస్తుతం రాష్ట్రంలో కూరగాయలు, నూనెలు, పప్పులు, చెరుకు, అయిల్ పాం తదితర పంటల లోటు ఉంది. అలాగే హార్టికల్చర్ పంటల ప్రయోగ కేంద్రాలు నిర్వహించి పై పంటలపై కేంద్రీకరించాలి, లోటును భర్తీ చేయాలి. హార్టికల్చర్ పంటలను ప్రాసెస్ చేసి, గ్రేడింగ్ చేసి దగ్గరలో ఉన్న ముస్లిం దేశాలకు ఎగుమతులు చేయడం ద్వారా రైతులకు లాభాలు కట్టబెట్టవచ్చు. ప్రస్తుతం ఈ శాఖలో 901 పోస్టులు ఖాళీలు ఉన్నాయి, వాటిని వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నది.

### వ్యవసాయశాఖలో ఖాళీలు

ప్రతి మూడు గ్రామాలకు ఒక ఏఓను నియమించాలి. ప్రస్తుతం ఉన్న పోస్టుల ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలి. అన్ని వ్యవసాయ పరిశోధన కేంద్రాలను పని చేయించాలి. రైతుల పర్యటనలు పెట్టాలి. వాటికి నిధులు కేటాయించి పరిశోధన కేంద్రాలలో రైతులకు క్లాసులు పెట్టాలి. రాష్ట్రంలోని 2,208 రైతు వేదికలను రైతు సలహా కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఆ కేంద్రం నుండే రైతులకు సలహాలివ్వాలి. రైతుల పంటల జబ్బులకు సలహాలు ఇవ్వడానికి టోల్ నెంబర్లు కేటాయించాలి. ప్రణాళికలో ఐప్సోమ్ పంటల వివరాలను స్పష్టపరచాలి. కెవికెల పనిని మెరుగుపర్చాలి. పంటలేగాక మార్కెట్ చట్టాలు ఎగుమతి, దిగుమతుల ఫలితాలను వివరించాలి. పంటలు వేయు సందర్భంగా, కోతల అనంతర కృషికి సంబంధించి విధానాలను ప్రణాళికలో చెప్పాలి. పంటల నిల్వ సౌకర్యం, అమ్మకపు సందర్భంగా రైతు బంధు (సరుకు తాకట్టు పెట్టుకొని డబ్బు ఇవ్వడం) పథకం సక్రమంగా అమలు చేయాలి. ఎంపిక చేసిన జిల్లా కేంద్రాల్లో ల్యాబ్ సౌకర్యం కల్పించి కల్తీ, నాణ్యతలేని విత్తనాలను, ఎరువులను పరిశీలించి చర్యలు చేపట్టాలి. ఒకే పంటల విధానం కాక బహుళ పంటల సేద్యాన్ని ప్రోత్సహించాలి.

### బడ్జెట్, రుణప్రణాళిక

ప్రణాళికలో చివరి అంశంగా గత మూడేండ్ల బడ్జెట్తో పాటు రానున్న ఏడాదికి కేటాయించిన వ్యవసాయ బడ్జెట్ వివరాలను అంశాల వారీగా ప్రకటించాలి. కేంద్ర సహాయాన్ని విడిగా జాబితా ఇవ్వాలి. హార్టికల్చర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన్ కేంద్రాల కేటాయింపులు స్పష్టంగా బడ్జెట్లో ఇవ్వాలి. బ్యాంకుల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి "రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం"లో రిజర్వుబ్యాంకు ఆదేశాలను అమలు చేయాలి. రైతులందరికీ రుణాలివ్వాలి. ఇందుకు ఎస్ఎల్బిసి బాధ్యత వహించాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలివ్వాలి. 15 శాతం దళిత గిరిజనులకు, 8.3 శాతం సన్న-చిన్నకారు రైతులకు రుణాలివ్వాలని ఆర్బిఐ ఆదేశించింది. పంటల రుణాలు, దీర్ఘ కాలిక రుణాలు, వ్యవసాయ అనుబంధ రుణాలు ఇవ్వాలి. బుక్ అడ్జెస్ట్మెంట్ పద్ధతి రద్దు చేయాలి. కాంఫౌండ్ వడ్డీ కాకుండా "సాలు సరి" వడ్డీని లెక్కగట్టాలి. పావలా వడ్డీ, వడ్డీమాఫీ, కేంద్ర వడ్డీ సహాయం తదితర పథకాల అమలు చేయని బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర బడ్జెట్ నిధులను సహకారా సంఘాలలో డిపాజిట్లు చేయాలి. సహకారా సొసైటీలు నిత్యావసర సరుకుల అమ్మకాలు, పంటల కొనుగోళ్లు చేయాలి. ఎఫ్పిఓ (రైతుల, ఉత్పత్తిదారుల ఆర్గనైజేషన్)లు ఏర్పాటు చేసి వాటి ద్వారా సేవలు కొనసాగించాలి. అధికారులను నిధులకు అకౌంట్ బులిటి బాధ్యత వహింపజేయాలి. ప్రతి మండలానికి నాలుగు సహకారా సంఘాలు నెలకొల్పాలి. కేంద్ర ఎన్సిడిసి సహాయంతో భవనాలు, గోదాంల నిర్మాణం చేపట్టాలి. పంటలలో కనీసం 70 శాతం నిల్వ సౌకర్యం కల్పించాలి. తాత్కాలిక రేకుల షెడ్, సిమెంట్ గద్దెలు నిర్మాణం చేసి మార్కెట్కు వచ్చిన పంటలు ఆకాల వర్షాల వల్ల నష్టపోకుండ సౌకర్యం కల్పించాలి. తగినన్ని టార్పాలిన్స్ అందుబాటులో పెట్టాలి. రైతులకు అవసరమైన అన్ని సరుకులను సొసైటీల ద్వారా అందించాలి. కొన్ని సంఘాలలో గ్రేడింగ్, ప్రాసెసింగ్ జరిపే ఏర్పాట్లు చేయాలి. సహకార వ్యవస్థలో ఐదంచెల విధానానికి బదులు మూడంచెల విధానాన్ని అమలు చేయాలి. అనగా జిల్లా కమిటీలు, రిజర్వు బ్యాంకు అంచెలను తొలగించాలి. ప్రయివేటు రుణాలను బ్యాంకు రుణాలుగా మార్చాలి. వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ప్రస్తుతం మధ్య దళారీలు కొనసాగిస్తున్న దోపిడీ, కుంభకోణాలను అరికట్టాలి. రైతు బంధు (గోదాములలో ధాన్యం తాకట్టుపెట్టుకొని డబ్బులు ఇవ్వడం) రైతులకు అమలు చేయాలి. ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి అదనపు ఆదాయం వచ్చే విధంగా చూడాలి. వ్యవ సాయ అనుబంధ ఉత్పత్తులు కోళ్లు, గొర్రెలు, మేకలు, చేపలు, పాలు తదితర ఉత్పత్తులను పెంచడానికి తగిన ప్రణాళిక రూపొందించాలి.

### ప్రకృతి వైపరీత్యాలు

గతంలో యాక్షన్ ప్లాన్లో ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి నిబంధనలు మాత్రమే ప్రచురించారు. దాంతో పాటు గత రెండేండ్లలో జరిగిన నష్టం మండలాల వారీగా ప్రకటించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ఆర్థిక సంస్థలు ఇచ్చే పరిహారాన్ని ప్రణాళికలో తెలియబరచాలి. అన్ని పంటలకు ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించి, బీమా సౌకర్యం కల్పించాలి. ఇందుకు నిబంధనలు రూపొం దించాలి. రైతుబీమా ప్రస్తుతం 18-59 సంవత్సరాల వయస్సు వారికే ఉంది. దీనిని 18-70 సంవత్సరాలకు పెంచాలి. ప్రస్తుత బీమా ఆగస్టు 15తో పూర్తవుతుంది గనుక తిరిగి పునరుద్ధరించాలి. సిపిఓ (చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్) ద్వారా క్రాప్ కటింగ్ చేసి నష్టాన్ని అంచనా వేయాలి.రాష్ట్ర వ్యవసాయ శాఖ శాస్త్రీయంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి. పై విధానాలు అమలు చేయడం ద్వారా రైతుల ఆత్మహత్యలను నివారించవచ్చు. వ్యవసాయ దిగుమతులను తగ్గించి, ఎగుమతులు కొనసాగించవచ్చు. నష్టాల్లో ఉన్న వ్యవసాయాన్ని లాభాల్లోకి తీసుకు రావచ్చు.

# ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించండి

**- మాజీమంత్రి హరీష్ రావు**
**- మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్.**
**- మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్**
**- మాజీ మంత్రి దయాకర్ రావు**
**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**మరిపెడ,మే23(పిసిడబ్ల్యూ న్యూస్):** బెదిరింపులు,బ్లాక్ మెయిలింగ్ చేయడమే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నైజమని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు.గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఉమ్మడి వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కోరుతూ మాజీ మంత్రి ధరంసోత్ రెడ్యా నాయక్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు కార్యకర్తలకు,ఓటర్లకు దిశా నిర్దేశం చేశారు.ఐదు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు విరక్తి కలిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బాండ్ పేపర్లు రాసిచ్చి ప్రజలను నిండా ముంచారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని చెప్పి,ఒక్క ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరుద్యోగ భృతి ఇస్తామని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో చెప్పించి నిరుద్యోగులను మోసం చేసారని ఆరోపించారు. విద్యవంతుడైన ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.తీన్మార్ మల్లన్నకు అధికార వ్యామోహం తప్ప నిరుద్యోగుల,విద్యార్థుల సమస్యలు పట్టవని విమర్శించారు.తీన్మార్ మల్లన్నకు చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్,విద్యార్థినులకు స్కూటి అమలుచేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని చాలెంజ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంనోటిఫికేషన్ ఇచ్చి,పరీక్ష పెట్టి ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చి తమ ఖాతాలో వేసుకున్నాడని ఎద్దేవా చేశారు.సమస్యలపై స్పందించే రాకేష్ రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు. అదేవిధంగా బీజేపీ పాలనలో దేశంలో పేదరికం,నిరుద్యోగం పెరుగుతుందని ఆరోపించారు.రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని విద్యార్థులను,నిరుద్యోగులను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీకి రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు లేదని స్పష్టం చేశారు.మేధావులు, విద్యావంతులు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, హుజురా బాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,కౌశిక్ రెడ్డి,అనిల్ కుమార్ జాదవ్,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, జన్సన్,జెడ్పీ చైర్ పర్సన్ అంగోతు బిందు,జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి,కుడితి మహిందర్ రెడ్డి,ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోపాక్ క్రికెట్ మ్యాచ్ ..

# 20 వేల డాలర్లకు ఒక టికెట్



**న్యూఢిల్లీ:** ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటేనే హైవోల్టేజ్ గేమ్. ఇక ఆ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు క్రికెట్ అభిమానులు ఎగబడుతుంటారు. నిజానికి ఈ రెండు దేశాల మధ్య ప్రస్తుతం ద్వైపాక్షిక సిరీస్‌లు లేవు. కానీ అప్పుడప్పుడు ఈ రెండు జట్లూ..ఐసీసీ టోర్నీల్లో తలపడుతుంటారు. అయితే వచ్చే నెలలో అమెరికాలో జరగనున్న టీ 20 వరల్డ్‌కప్‌లో దాయది సమరం జరగనున్నది. జూన్ 9వ తేదీన జరగనున్న ఈ మ్యాచ్‌కు ఫుల్ క్రేజీ ఉంది. ఇక ఆ మ్యాచ్ టికెట్లను భారీ ధరకు అమ్మేస్తున్నారు. ఒక్కొక్క టికెట్‌ను 20 వేల డాలర్ల అంటే సుమారు 17 లక్షలకు ఒక టికెట్‌ను అమ్ముతున్నట్లు తెలుస్తోంది. అధిక ధరలకు టికెట్లను అమ్మడాన్ని ఖండిస్తూ ఐపీఎల్ మాజీ చైర్మెన్ లలిత్ మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు.న్యూయార్క్‌లోని నాసౌ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌కు భారీ ధరకు టికెట్లు అమ్ముతున్నారని, క్రికెట్ ఆటను ప్రోత్సహిస్తున్నారా లేక ఆ క్రీడను అడ్డుకుంటున్నారా అని లలిత్ మోదీ ప్రశ్నించారు. డైమండ్ క్లబ్‌కు చెందిన టికెట్లను 20 వేల డాలర్లకు అమ్మడం షాక్‌కు గురిచేస్తోందన్నారు. క్రికెట్‌ను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అమెరికాలో వరల్డ్‌కప్‌ను నిర్వహిస్తున్నారని, కానీ లాభాలు ఆర్జించేందుకు కాదు అని లలిత్ మోదీ తెలిపారు. అనేక వెబ్‌సైట్లు క్రికెట్ మ్యాచ్‌లకు చెందిన టికెట్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై ఇప్పటి వరకు ఐసీసీ అధికారికంగా స్పందించలేదు.

# టీమిండియా హెడ్ కోచ్ రేసులో రికీ పాంటింగ్ !




**ముంబై:** భారత క్రికెట్ జట్టుకు చీఫ్ కోచ్ కావాలని బీసీసీఐ ఇటీవల ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే హెడ్ కోచ్ పదవి చేపట్టేందుకు బీసీసీఐకి చెందిన ఓ వ్యక్తి ఆస్ట్రేలియా క్రికెటర్ రికీ పాంటింగ్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆసీస్ దిగ్గర బ్యాటర్ రికీ కూడా కన్ఫర్మ్ చేశాడు. ప్రస్తుతం హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ జూన్‌లో రిటైర్ అవుతున్నాడు. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం బీసీసీఐ వెతుకులాట ప్రారంభించింది.మే 13వ తేదీన హెడ్‌కోచ్ పదవి కోసం బీసీసీఐ ప్రకటన ఇచ్చింది. ఐపీఎల్ జరుగుతున్న సమయంలో బీసీసీఐ అధికారులతో తనతో కోచ్ పదవి గురించి చర్చించినట్లు రికీ తెలిపాడు. రిపోర్టులు వచ్చాయని, సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు వ్యాపిస్తుంటాయని, అయితే కోచిం గ్ బాధ్య తల గురించి ఓ బీసీసీఐ వ్యక్తితో సంప్రదింపులు జరిగినట్లు పాంటింగ్ తెలిపాడు. సీని యర్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తిగానే ఉన్నా.. ప్రస్తుతం కుటుంబంతో ఎక్కు వ సమయం గడిపేందుకు ఇష్టపడుతున్నట్లు 48 ఏళ్ల రికీ వెల్లడించాడు.గతంలో 2019లో ఆస్ట్రే లియా అసిస్టెంట్ కోచ్‌గా చేశాడు. టీ20 జట్టుకు కోచ్‌గా కూడా చేశాడు. ప్రస్తుతం 2018 నుం చి ఐపీఎల్‌లో డీసీ జట్టుకు హెడ్‌కోచ్‌గా చేస్తున్నాడు. హెడ్‌కోచ్ పాత్రను పోషిం చేం దుకు మరో ఆసీస్ బ్యాటర్ జస్టిన్ లాంగర్, లంక క్రికెటర్ జయవర్ధనే, కివీస్ క్రికెటర్ ఫ్లెమిం గ్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. భారత క్రికెటర్లలో గౌతమ్ గంభీర్ కూడా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది.

## ఏఐతో ఇంటర్వ్యూ .. నష్ట పరిహారం కేసు గెలిచిన మైఖేల్ షూమాకర్ ఫ్యామిలీ





**బెర్లిన్:** ఫార్ములా వన్ స్టార్ డ్రైవర్ మైఖేల్ షూమాకర్ కుటుంబం .. ఏఐ ఇంటర్వ్యూ కేసులో భారీ నష్టపరిహారాన్ని గెలిచింది. జర్మనీ మ్యాగ్జిన్ ఏఐ ఆధారిత ఇంటర్వ్యూను పబ్లిష్ చేసిన కేసులో.. షూమాకర్ కుటుంబానికి 2 లక్షల యూరోలు చెల్లించాలంటూ కోర్టు ఆదేశించింది. ఫార్ములా వన్ రేసును షూమాకర్ ఏడు సార్లు గెలిచిన విషయం తెలిసిందే. ఫేక్ ఏఐ ఇంటర్వ్యూ కేసులో మునిచ్ లేబర్ కోర్టు తీర్పును వెలువరించినట్లు షూమాకర్ ఫ్యామిలీ తెలిపింది. ఫంకే మీడియా గ్రూపు దీన్ని సెటిల్ చేసింది. డై అక్తుల్లే మ్యాగ్జిన్ .. షూమాకర్‌పై కథనాన్ని ప్రచురించింది. గత ఏడాది మ్యాగ్జిన్ ఎడిటర్‌ను తొలగించారు. షూమాకర్ ఫ్యామిలీకి ఫంకే మీడియా గ్రూపు క్షమాపణలు చెప్పింది.55 ఏళ్ల ఫెరారీ డ్రైవర్ షూమాకర్.. చాన్నాళ్ల నుంచి ఆయన పబ్లిక్‌లో కనిపించడం లేదు. 2013లో ఆల్ప్స్ పర్వతాల్లో స్కీయింగ్ చేస్తుండగా ఆయన మెదడుకు గాయమైన విషయం తెలిసిందే. అయితే ఆ డ్రైవర్ ప్రైవసీ గురించి ఫ్యామిలీ సమాచారాన్ని అత్యంత రహస్యంగా దాస్తోంది. 2023 ఏప్రిల్‌లో డై అక్తుల్లే అనే మ్యాగ్జిన్ తన ఫ్రెంట్ కవర్ పేజీలో షూమాకర్ ఇంటర్వ్యూను పబ్లిష్ చేసింది.

## ఐపీఎల్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పిన దినేశ్ కార్తీక్



**అహ్మదాబాద్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు బ్యాటర్ దినేశ్ కార్తీక్.. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు గుడ్‌బై చెప్పేశాడు. బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ అతనికి చివరిది. ఇదే తన చివరి ఐపీఎల్ అని చెప్పిన కార్తీక్‌కు .. నిన్న మ్యాచ్ ముగిసిన తర్వాత తోటి ఆటగాళ్లు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. నిజానికి రిటైర్మెంట్ అంశాన్ని దినేశ్ కార్తీక్ సూటిగా చెప్పకపోయినా.. లీగ్‌ను ప్రసారం చేస్తున్న సంస్థ మాత్రం అతని రిటైర్మెంట్‌పై సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. దినేశ్ 16 ఏళ్ళ క్రితం టీ20 లీగ్‌లో ఎంట్రీ ఇచ్చారు. ఈ ఫార్మాట్‌లో అత్యుద్భుత ఫినిషర్‌గా దినేశ్ కార్తీక్‌కు గుర్తింపు ఉన్నది.

## ఆర్సీబీ ఓటమి.. కన్నీళ్లు పెట్టుకున్న అనుష్క శర్మ..



ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడడంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మరోసారి విఫలమైంది. ఈసారైనా టైటిల్ గెలవాలనుకున్న ఆర్సీబీ ఆశలు అడియాశలయ్యాయి.గడిచిన 16 సీజన్లుగా ఊరిస్తున్న ట్రోఫీ దక్కించుకోవడంలో ఆర్సీసీ జట్టు 17వ సారీ తడబడింది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో బుధవారం జరిగిన 'ఎలిమినేటర్' మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓటమి చవిచూసి ఇంటి బాటపట్టింది. కప్పు గెలుస్తుందని ఆశలు పెట్టుకున్న అభిమానులకు నిరాశే మిగిలింది. ఇక మ్యాచ్‌ను స్టాండ్స్‌లో వీక్షించిన విరాట్ కోహ్లీ సతీమణి అనుష్క శర్మ ఒక్కసారిగా నిరాశకు గురైంది. ఆర్సీబీ ఓటమితో అనుష్క కళ్లలో నీళ్లు తిరిగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఆర్సీబీ ఆటగాళ్లని ఉద్దేశించి అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు!

ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడాలని కలలు కన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు మరోసారి నిరాశే ఎదురైంది. సంచలన రీతిలో ప్లే ఆఫ్స్‌కు చేరుకున్న ఆ జట్టు ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడిపోవడంతో ఇంటి ముఖం పట్టింది. మరోసారి కల చెదరడంతో ఆర్సీబీ ఆటగాళు చెమర్చిన కళ్లు, భారమైన హృదయాలతో మైదానంలో కనిపించారు. మరోవైపు ఈసారైనా కప్పు గెలుస్తారని భావించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అభిమానుల హృదయాలు మరోసారి బద్దలయ్యాయి. తీవ్ర నిరాశకు గురయ్యారు. సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.కాగా ఓటమి బాధలో ఉన్న ఆర్సీబీ ఆటగాళ్లను ఉద్దేశించి చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు చేశాడు. వేడుకలు, దూకుడు స్వభావంతో ఐపీఎల్ ట్రోఫీని గెలవలేరంటూ ఆర్సీబీ ఆటగాళ్లను రాయుడు విమర్శించాడు. కేవలం చెన్నై సూపర్ కింగ్స్‌ని ఓడించినంత మాత్రన ఐపీఎల్ ట్రోఫీని గెలవలేరని, ఐపీఎల్ గెలవాలంటే ప్లేఆఫ్స్‌లో బాగా ఆడాలని వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. ఆర్సీబీ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ముగిసిన అనంతరం 'స్టార్‌స్పోర్ట్స్'తో మాట్లాడుతూ రాయుడు ఈ వ్యాఖ్యలు చేశాడు.కాగా బుధవారం రాత్రి జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓటమిపాలైంది. దీంతో ఐపీఎల్2024 నుంచి ఆర్సీబీ నిష్క్రమించింది. ఇక క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో రేపు (శుక్రవారం) సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి.




# ఆర్సీబీని విరాట్ కోహ్లీ వీడాలి.. అప్పుడే అది సాధ్యమవుతుంది




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుని అదేం దరిద్రం పట్టుకుందో ఏమో తెలీదు కానీ.. ట్రోఫీని ముద్దాడాలనుకుంటున్న ఆ జట్టు కల గత 17 ఏళ్ల నుంచి కలగానే మిగిలిపోయింది. గతంలో మూడుసార్లు ఫైనల్స్‌కి వెళ్లింది కానీ, ట్రోఫీని మాత్రం ప్రత్యర్థి జట్లు ఎత్తుకెళ్లిపోయాయి. ఈ సీజన్‌లో ఆర్సీబీ 10వ స్థానం నుంచి ప్లేఆఫ్స్‌కి దూసుకెళ్లడాన్ని చూసి.. ఈసారి కప్ కొట్టడం ఖాయమని అంతా భావించారు. తీరా చూస్తే.. ఎలిమినేటర్ దాకా వెళ్లి ఆ జట్టు నిష్క్రమించింది. దీంతో.. కప్ కొట్టాలన్న ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీ కల మళ్లీ కలగానే మిగిలింది.ఈ నేపథ్యంలోనే ఇంగ్లండ్ లెజెండ్ కెవిన్ పీటర్సన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ.. కోహ్లీకి ఒక సలహా ఇచ్చాడు. తన కెరీర్‌లో ఐపీఎల్ ట్రోఫీని గెలుపొందాలంటే.. కోహ్లీ మరో ఫ్రాంచైజీలో చేరితే ఉత్తమమని సూచించాడు. "నేను గతంలో చాలాసార్లు చెప్పాను. ఇప్పుడు కూడా చెప్తున్నాను. క్రీడల్లో గొప్ప గొప్ప ఆటగాళ్లు తాము అనుకున్నది సాధించడం కోసం, తమ జట్లని వదిలి ఇతర జట్లలోకి వెళ్లారు. తన జట్టుకి కప్ సాధించి పెట్టాలని కోహ్లీ ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఆరెంజ్ క్యాప్ నెగ్గడంతో పాటు జట్టుకి ఎంతో చేసినా.. ఫ్రాంచైజీ మాత్రం మరోసారి విఫలమైంది. ఆ జట్టుతో కోహ్లీకి ఉన్న అనుబంధం, వాణిజ్య విలువల గురించి నేను అర్థం చేసుకోగలను. కానీ.. తనకు ట్రోఫీ తెచ్చిపెట్టే జట్టులో ఆడేందుకు కోహ్లీ అర్హుడు" అని అతను చెప్పుకొచ్చాడు.ఇదే సమయంలో.. కోహ్లీ ఏ జట్టులో చేరితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని సైతం కెవిన్ పీటర్సన్ పంచుకున్నాడు. "కోహ్లీ ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరితే బాగుంటుందని అనుకుంటున్నాను. పైగా కోహ్లీ ఢిల్లీకి చెందినవాడు. అతనికి ఢిల్లీలో ఇల్లు ఉంది కూడా! మరి.. అతను బెంగళూరుని వదిలి ఢిల్లీకి ఎందుకు వెళ్లట్లేదు అర్థం కావడం లేదు. ఆర్సీబీలాగే డీసీ కూడా ట్రోఫీ కొట్టాలని బలంగా కోరుకుంటోంది" అని పీటర్సన్ పేర్కొన్నాడు. కోహ్లీకి సుదీర్ఘంగా ఆలోచించే సమయం ఆసన్నమైందని తాను అనుకుంటున్నానని అన్నాడు. రొనాల్డో, మెస్సీ లాంటోళ్లే తమ జట్లని వదిలి వేరే జట్లలోకి వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. మరి.. కోహ్లీ వేరే ఫ్రాంచైజీలోకి వెళ్తాడా? లేక ఆర్సీబీతోనే కొనసాగుతాడా? అనేది చూడాలి.



## ఏం చేస్తారో చేసుకోండి.. డ్రగ్స్ కేసులో హేమ సంచలన వ్యాఖ్యలు

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో టాలీవుడ్ నటి హేమకు పోలీసులు నోటీసులు పంపారు. రేవ్ పార్టీ కేసు విచారణలో భాగంగా కర్ణాటక పోలీసులు హేమకి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించగా.. ఈ పార్టీలో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు అడ్డంగా దొరికిపోయింది. డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ డ్రగ్స్ టెస్ట్‌లో హేమతో పాటు మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. దీంతో హేమతో పాటు పలువురికి పోలీసులు నోటీసులు పంపారు. అయితే ఘటనపై హేమ తాజాగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఏం చేస్తారో చేసుకోండి.. సమయం వచ్చినప్పుడు నేను కూడా మాట్లాడతా అంటూ మీడియాతో చెప్పుకొచ్చింది.మరోవైపు ఈ పార్టీకి వచ్చిన హేమ తన అసలు పేరును కృష్ణవేణిగా నమోదు చేసినట్లు పోలీసులు ప్రకటించారు. సోషల్ మీడియాలో ఆమె వీడియో వైరల్ అయ్యాకే హేమగా గుర్తించామని పోలీసులు తెలిపారు.



## ఏంటీ కీర్తిసురేశ్ లిప్‌లాక్ సీన్‌కు ఓకే చెప్పిందా..?


మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీ జాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది.మరి లిప్‌లాక్ సీన్ వార్తలపై కీర్తిసురేశ్ ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది.ఈ చిత్రాన్ని మే 31 2024 ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటిం చారు మేకర్స్. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.



## అదంతా అమ్మ ప్రభావం

తల్లి అతిలోకసుందరి అయినప్పుడు ఆమె పోలికలతో పుట్టిన కూతురూ అతిలోకసుందరే కదా. నిజానిక్కూడా న్యూ జనరేషన్ శ్రీదేవిలా మెరిసిపోతుంటుంది జాన్వీకపూర్. బాలీవుడ్‌లో తను నటించిన 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' చిత్రం ప్రమోషన్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్నది జాన్వీ. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తెలుగులో తాను చేస్తున్న 'దేవర' సినిమా గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'దేవర'లో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆ సినిమా యూనిట్ సభ్యులు నాతో ప్రేమగా ఉండటం చూస్తుంటే.. ఇదంతా అమ్మ ప్రభావం అని అర్థమవుతుంది. అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారు' అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ. ఇంకా చెబుతూ ' 'దేవర' భిన్నమైన కథ. తెరపై ఓ అందమైన వాతావరణం ఉంటుంది. ఇందులో నా పాత్ర పేరు 'తంగం'. వినోదాత్మకమైన పాత్ర. కచ్చితంగా మంచి పేరు తెచ్చే పాత్ర అవుతుంది. అక్టోబర్10 కోసం అందరితోపాటు నేనూ ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని తెలిపింది జాన్వీకపూర్.

## 'పుష్ప' సెకండ్ సాంగ్ అనౌన్స్ మెంట్ వీడియో రిలీజ్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషన్ క్రష్ రష్మిక మందాన కాంబో లో వస్తున్న చిత్రం 'పుష్ప-2'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా మూవీపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి.తాజాగా ఈ సినిమాలోని సెకండ్ సాంగ్ అనౌన్స్ మెంట్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. ఈ సాంగ్ ను మే 29వ తేదీన ఉదయం 11.07గంటలకు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే విడుదల చేసిన పుష్ప టైటిల్ సాంగ్ మంచి రెస్పాన్స్ వచ్చింది. దేవిశ్రీ ప్రసాద్ ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు. కాగా, ఆగస్టు 15న 'పుష్ప-2' ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున విడుదల కానుంది.



## పదేళ్ల కెరీర్ అద్భుతం.. మరెన్నో చేయాలి

బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. “హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు. పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా” అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ నీరసవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు. రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.